

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 251 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం, 12, ఆగస్టు 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అడుగంటిపోతున్న మానవత్వ విలువలు!



అడుగంటి పోతున్న మానవత్వ విలువలు

పేదల బతుకులు మారేదెన్నడు.. స్వార్థం పేరిట దోపిడితనం

పేదలంటే పట్టింపు లేని ప్రభుత్వాలు

పోరాటలకే పరిమితమవుతున్న ప్రతిపక్షాలు

ఢిల్లీ రాజధాని పోరాటాలపై రాబందుల దాడులు

ప్రజా సమస్యలను వక్రీకరిస్తున్నారు

ప్రభుత్వ సేవలు ప్రజల కోసమా పలుకుబడిదారుల కోసమా

పేదలను ఆదుకోండి.. ప్రజలకు వీలైనంత సేవలు చేయండి

రాజకీయ పదవులు ఎప్పుడు శాశ్వతం కాదు

డాక్టర్ బరిగెల శివ

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



దేశంలో మానవత్వ విలువలు క్రమంగా అడుగంటిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, కూలీలు, కార్మికుల జీవన పరిస్థితులను మెరుగు పర్చడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రజల సంక్షేమం కంటే రాజకీయ పార్టీల స్వలాభానికే అధిక ప్రాధాన్యం లభిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వాలు అప్పుల మీద అప్పులు చేస్తూ పేదల ఆర్థిక భారాన్ని మరింత పెంచుతున్నా యని ఆరోపించారు. నిరుద్యోగం పెరిగిన రాష్ట్రాలకు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. డిమాని టైజేషన్, కరోనా సమయంలో చోటు చేసుకున్న ఆర్థిక పరిణామాలు పేదల జీవితాలను తీవ్రంగా దెబ్బతీశాయని పేర్కొన్నారు. సంపన్నుల ఆస్తులు పెరుగుతున్నా.. బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మాత్రం మెరుగుపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పేదలకు అవసరమైన సదుపాయాలు, నిత్యావసరాలు అందించి ప్రభుత్వాలు మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు. రాజకీయ పదవులు శాశ్వతం కావని.. ప్రజాసేవే రాజకీయ నాయకుల ప్రధాన బాధ్యత అని డాక్టర్ బరిగెల శివ హితవు పలికారు.

- హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

2

## శ్రీకాంత్ నాయక్‌కు 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చిన డా. బరిగెల శివ

ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి చేరుకుని పరామర్శ

శ్రీకాంత్ నాయక్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న డా. శివ

మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచన

కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా

వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి

4



పంజాగుట్ట శ్మశానవాటికలో కలకలం..

## చిన్నారి మృతదేహం అదృశ్యం

ఆరు నెలల క్రితం నెలలు నిండకుండానే కవలలకు జన్మనిచ్చిన దంపతులు

అనారోగ్యంతో శనివారం ఓ శిశువు మృతి.. శ్మశానవాటికలో ఖననం

మరుసటి రోజే రెండో శిశువు మృతి.. అంత్యక్రియలకు వెళ్లిన కుటుంబం

మొదటి శిశువు మృతదేహం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళన

కాటికాపరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న బంజారాహిల్స్ పోలీసులు



2

## బీజేపీ, కాంగ్రెస్ ఉచ్చులో పడకండి

జెన్ జీ విద్యార్థులు, యువతకు బీఎస్పీ అధినేత్రి మాయావతి సూచన

జంతర్ మంతర్‌లో బీజేపీ ఉద్యమాన్ని కాంగ్రెస్ హైజాక్ చేస్తే..రాంచీలో విద్యార్థుల నిరసనను బీజేపీ హైజాక్ చేసిందని ఆరోపణ

2



## రేవంత్‌కు సొంత పార్టీ నుంచే సెగ..!

"నోరు అదుపులో పెట్టుకో" అంటూ మహేష్ కుమార్ గౌడ్ వార్నింగ్?

"ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం" అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం..! : డాక్టర్ బరిగెల శివ



3

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# బీజేపీ, కాంగ్రెస్ ఉచ్చులో పడకండి

**జెన్ జీ విద్యార్థులు, యువతకు బీఎస్పీ అధినేత్రి మాయావతి సూచన**
**జంతర్ మంతర్‌లో బీజేపీ ఉద్యమాన్ని కాంగ్రెస్ హైజాక్ చేస్తే..రాంచీలో విద్యార్థుల నిరసనను బీజేపీ హైజాక్ చేసిందని ఆరోపణ**



**న్యూఢిల్లీ, 11 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**

కేంద్రంలోని అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల రాజకీయ ఉచ్చులో పడొద్దని జెన్ జీ విద్యార్థులు, యువతకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి సూచించారు. విద్యార్థులు, యువతను తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని ఆ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయని ఆమె ఆరోపించారు. మంగళవారం లక్నోలో మీడియాతో మాట్లాడిన మాయావతి అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగకుండా, ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెస్తూ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. “బీజేపీ, కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాల ఉచ్చులో పడకుండా సమస్యల పరిష్కారంపైనే జెన్ జీ విద్యార్థులు, యువత దృష్టి సారించాలి. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీజేపీ చేపట్టిన ఆందోళనను కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు హైజాక్ చేసినట్లుగా.. జార్ఖండ్‌లోని రాంచీలో విద్యార్థులు చేపట్టిన నిరసనను బీజేపీ హైజాక్ చేసింది” అని మాయావతి ఆరోపించారు. విద్యార్థులు, యువతతో పాటు పేదలు, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం తక్షణ అవసరమని ఆమె పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రయోజనాలకు విద్యార్థులు, యువత బలికావద్దని హితవు పలికారు.

### విద్యార్థులు, యువత పక్షాన బీఎస్పీ

బీఎస్పీ ఎల్లప్పుడూ విద్యార్థులు, యువత పక్షాన నిలుస్తుందని మాయావతి తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు, యువత సంక్షేమానికి కట్టుబడి పనిచేశామని గుర్తు చేశారు. త్వరలో పంజాబ్, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విద్యార్థులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆమె ఆరోపించారు.

### ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలని మాయావతి డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని పేర్కొంటూ, అన్ని వర్గాల ప్రజలు తమ పార్టీకి మద్దతు ఇచ్చి అధికారంలోకి తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు.

# కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి కాంపా నిధులు మంజూరు చేయాలి

**ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లకు త్వరగా అనుమతులివ్వాలి**
**జంతువుల కదలికలపై వీడియో, ఆడియో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి**
**ఎంపీ డా. కడియం కావ్య**

**న్యూఢిల్లీ, 11 ఆగస్టు 2026 (జై భీమ్ న్యూస్)**




హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ (కాంపా) నిధులు మంజూరు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య కోరారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో సింహాల ఎన్‌క్లోజర్, నైట్ షెల్టర్, హైనా, జాకల్, వైల్డ్‌డాగ్ ఎన్‌క్లోజర్లు, నైట్ షెల్టర్లు, సరీసృపాల ఎన్‌క్లోజర్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ అటవీ శాఖ ఇప్పటికే కేంద్ర జూ అథారిటీకి సమర్పించిందని ఎంపీ తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు ప్రతిపాదనల్లో సవరణలు చేసి డిజైన్లు, డ్రాయింగ్‌లు సమర్పించినందున వాటికి త్వరగా ఆమోదం ఇవ్వాలని కోరారు. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జూలాజికల్ పార్క్‌లో జంతువుల సంరక్షణతో పాటు మొక్కల పెంపకం, పచ్చదనం అభివృద్ధి, పార్క్ విస్తరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని డా. కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాంపా నిధులను విడుదల చేసి ఈ అభివృద్ధి పనులకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

జంతువుల కదలికలు, ప్రవర్తనను నిరంతరం గమనిస్తూ వాటి సంరక్షణ, భద్రతను పర్యవేక్షించేందుకు వీడియో, ఆడియో రికార్డింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎంపీ సూచించారు. ఆధునిక పర్యవేక్షణ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా జంతువుల సంరక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. కాకతీయ జూలాజికల్ పార్క్‌ను వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ విద్య, పర్యావరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే వరంగల్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడతాయని ఎంపీ పేర్కొన్నారు.

### ప్రతిపాదనలను పరిశీలిస్తాం: జూ అథారిటీ

ఎంపీ డా. కడియం కావ్య చేసిన విజ్ఞప్తులపై కేంద్ర జూ అథారిటీ సభ్య కార్యదర్శి డా. వి. క్లెమెంట్ బెన్ సానుకూలంగా స్పందించారు. కాకతీయ జూలాజికల్ పార్క్ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ డా. కడియం కావ్య వెల్లడించారు.

# అడుగంటి పోతున్న మానవత్వ విలువలు

**పేదల బతుకులు మారేదెన్నడు**
**స్వార్థం పేరిట దోపిడితనం**
**పేదలంటే పట్టింపు లేని ప్రభుత్వాలు**
**పోరాటలకే పరిమితమవుతున్న ప్రతిపక్షాలు**
**ఢిల్లీ రాజధాని పోరాటాలపై రాబందుల దాడులు**
**ప్రజా సమస్యలను వక్రీకరిస్తున్నారు**
**ప్రభుత్వ సేవలు ప్రజల కోసమా పలుకుబడిదారుల కోసమా**
**పేదలను ఆదుకోండి**
**ప్రజలకు వీలైనంత సేవలు చేయండి**
**రాజకీయ పదవులు ఎప్పుడు శాశ్వతం కాదు**
**డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పేద ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.దేశంలో మానవత్వ విలువలు అంతరించిపోవడానికి స్వార్థపూరితమైన స్వభావాలే కారణమని విశ్లేషించారు.ప్రజల జీవన విధానంపై పెరిగిపోతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలనే ప్రయత్నాలు చేయాల్సిన ప్రభుత్వాలు అప్పుల మీద అప్పులు చేసుకుంటూ పోతూ ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేయాలనే స్వభావాన్ని కనపర్చాల్సింది పోయి ప్రభుత్వాలు పాలిస్తున్న విధానాలకు పేద ప్రజల అభివృద్ధిని ఆసరాగా చూపిస్తూ లెక్కకు మించిన ప్రభుత్వ సొమ్మును వెనకేసుకుంటున్నారని తీవ్రంగా మండిపడ్డారు.చిన్న చిన్న కూలి పని చేస్తూ జీవనోపాధిని కొనసాగిస్తున్న సామాన్యులు ఆకలితో అల్లాడుకుండగా కూలీల కష్టాలను పేదల కష్టాలను ఆకలితో అలమటిస్తున్న ప్రజల కష్టాలను తీర్చడానికి ప్రభుత్వాలు అన్ని విధాలుగా సహాయపడాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో పరిపాలన కొనసాగిస్తున్న రాష్ట్రాలన్నీ ప్రజాసంక్షేమాల అభివృద్ధిపై తగినంత శ్రద్ధను కనపరచడం లేదని స్పష్టం చేశారు.రాజకీయ అభివృద్ధి, రాజకీయ పార్టీల అభివృద్ధి, రాజకీయ కార్యక్ర మాల్లో అభివృద్ధి మాత్రం జోరుగా పెరిగిపోతుందని ప్రజల ఆలోచన విధానాలను పూర్తిగా విడమరుస్తూ రాజకీయ స్వలాభాన్ని కొనసాగిస్తున్న ప్రభుత్వాలపై తీవ్రంగా మండిపడ్డారు.దేశంలో ఏ రాష్ట్రంలోనైతే నిరుద్యోగ వ్యవస్థ పెరిగిపోతుందో ఆ రాష్ట్ర భవిష్యత్తుకు అర్థం ఉండదని గుర్తు చేశారు.దేశంలో అత్యంత భయంకరమైన రెండు సంఘటనలను దేశ ప్రజలు మర్చిపోలేకపోతున్నారని గుర్తు చేశారు.మొదటగా డిమానిటైజేషన్ సమయంలో దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం దేశ పేద ప్రజలను కనీసపు కూడుకు నోచుకోకుండా చేసిందని స్పష్టం చేశారు.లక్షల కోట్ల రూపాయలు నోట్ల మార్పిడి కోసం వ్యాపారాలు జరిగాయని అలాంటి వాటిని అప్పట్లో ప్రభుత్వాలే ప్రోత్సహించినట్లుగా లెక్కలేనన్ని ఆర్థిక దోపిడీ సంఘటనలు సోషల్ మీడియాలో దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందాయని గుర్తు చేశారు.అలాంటి సందర్భంలోనే దేశంలో అన్ని రాజకీయ పార్టీలు ఆయా ప్రభుత్వాల పార్టీలకు సంబంధించిన అధికార కార్యాలయాలను నిర్మించుకున్నారని దేశ చరిత్ర స్పష్టంగా తెలియజేస్తున్నారు.రాజకీయ పార్టీల అభివృద్ధిపై రాజకీయ పార్టీల వ్యక్తిగత జెండా బలోపేతంపై ఉన్న శ్రద్ధ ప్రజాసేవపై లేకపోవడం దేశ ప్రజలకు దురదృష్టం అంటిపట్టినట్టుగా ఉందన్నారు.కరోనా సమయంలో దేశమంతా అల్లకల్లోలమై అల్లాడుతుండగా కేవలం ఇద్దరే ఇద్దరు పారిశ్రామిక వ్యాపారస్తులు అధాని, అంబానీల ఆస్తులు వందల రేట్లు వెయ్యిన్ని రేట్లు పెరగడం దేశం అభివృద్ధి దరిదాపుల్లోనికి కూడా రాకుండా పోయిందన్నారు.ఒకప్పుడు సోషల్ మీడియా అంటే చాలా చిరాకుతో అసహనం వ్యక్తం చేసిన దేశ ప్రజలు ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం దేశ రాజకీయాలపై తీవ్రమైన ఒత్తిడిని తీసుకొస్తూ దేశ రాజకీయ పునాదులను కదిలిస్తుందని అన్నారు.మంచి మనస్తత్వం కలిగిన రాజకీయ నాయకులు ఎవరైనా గాని ప్రజాసేవకు కట్టుబడి ప్రజల కోసం మేలు చేయడం ప్రాథమిక హక్కులుగా భావిస్తూ ప్రజల జీవన విధానాన్ని అభివృద్ధి పరిచే క్రమంలో ఎంతో శక్తివంతంగా పనిచేస్తున్నారని అభినందించారు.ప్రస్తుతం భారతదేశ ఆర్థిక లావాదేవీలు సంపన్నుల జీవితాల్లో అత్యంత పెను మార్పులను తీసుకొస్తూ అంచలంచలుగా అభివృద్ధి పథంలోనికి తోసి వేస్తుండగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన కార్మికులు శ్రామికులు ఆర్థిక స్థితిగతులను దాటలేక దేశ రాజకీయాలను తట్టుకోలేక ప్రజాభివృద్ధి మెరుగుపడలేక అత్యంత దయనీయమైన జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు కావలసిన సదుపాయాలను, నిత్యవసరాలను సమకూర్చడంలో ప్రభుత్వాలు మానవత్వాన్ని చాటుకోవాలని గుర్తు చేశారు.దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక సంక్షోభానికి పేద ప్రజల అభివృద్ధికి ఏ విధమైన సంబంధం లేదని అప్పుల దేశం పేద ప్రజల జీవితాలను అభివృద్ధి చేయాలి కానీ దేశంలో పెరిగిపోతున్న అప్పుల వల్ల ధనికులకు మేలు జరుగుతూ పేదలు కడుపేదలుగా మారిపోతున్నారని మరొకసారి హెచ్చరించారు.రాజకీయ నాయకుల మనస్తత్వం అడుగంటి పోతుందని దేశ ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు వాళ్ల వాళ్ల బాధ్యతలను ఇకనైనా గుర్తుకు తెచ్చుకోవాలని హితవు పలికారు.

# రేవంత్‌కు సొంత పార్టీ నుంచే సెగ..!

**“నోరు అదుపులో పెట్టుకో” అంటూ మహేష్ కుమార్ గౌడ్ వార్నింగ్?**
**“ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం” అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం..!**
**డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి హాట్‌టాపిక్‌గా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై సొంత పార్టీకి చెందిన కొందరు సీనియర్ నాయకులు అసంతృప్తితో ఉన్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మధ్య విభేదాలు ముదురుతున్నాయన్న కథనాలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇటీవల కూడా కాంగ్రెస్‌లో రేవంత్ వర్గం, మహేష్ కుమార్ గౌడ్ వర్గం అంటూ చర్చలు జరిగిన విషయం తెలిసిందే.

### అధిష్ఠానం ముందే అసంతృప్తి?

ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్వహించిన సమావేశాల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్‌లోని పరిస్థితులు, పార్టీ వ్యవహారాలపై నేతల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే నేతలు పరస్పరం తీవ్ర పదజాలంతో విమర్శించుకున్నారనే అంశానికి ప్రస్తుతం స్పష్టమైన అధికారిక ధృవీకరణ లేదు.

### “ఇది రేవంత్ ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం”

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఇతర శాఖల వ్యవహారాల్లో జోక్యం ఎక్కువైందని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రచారం. “ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం” అంటూ ఆయన వ్యాఖ్యానించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

### మహేష్ కుమార్ గౌడ్ నుంచి కూడా అసంతృప్తి?

పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే అంశాన్ని మహేష్ కుమార్ గౌడ్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాదాద్రి దేవాలయ ట్రస్టు బోర్డు నియామకాలు సహా కొన్ని పదవుల విషయంలో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి ఉందని ఆయన చెప్పినట్లు కథనాలు వినిపిస్తున్నాయి. పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో పదవుల విషయంలో అసంతృప్తి ఉన్న విషయం తన దృష్టికి కూడా వచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ పేర్కొన్నట్లు సమాచారం.

### “నోరు అదుపులో పెట్టుకోండి” అంటూ వార్నింగ్?

ఇదిలా ఉండగా, బోనాల సందర్భంగా జరిగిన ఓ విందులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరికలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. “నా గురించి ఎవరి దగ్గర ఏం మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది” అని ఆయన అన్నట్లు ప్రచారం ఉన్నప్పటికీ, దీనిపై అధికారిక ధృవీకరణ లేదు.

### రేవంత్ వ్యాఖ్యలపై కూడా చర్చ

సమన్వయ కమిటీ సమావేశాల అనంతరం హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కొందరు కాంగ్రెస్ నేతలపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. అయితే ఆయన నిజంగా ఎవరిని, ఏ సందర్భంలో ఏమన్నారన్న దానిపై అధికారిక ప్రకటన వెలువడలేదు.

### కాంగ్రెస్‌లో “కౌరవులు-పాండవులు”?

తెలంగాణ కాంగ్రెస్‌లో పాత కాంగ్రెస్ నాయకులు, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన నాయకుల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోందనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో ఉంది. కొందరు ఈ విభేదాలను “కౌరవులు--పాండవుల గ్రూపులు”గా అభివర్ణిస్తున్నారని సమాచారం.

### భట్టి వైఖరిపై కూడా చర్చ

మరోవైపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాత్రం ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతుగా నిలుస్తున్నారని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అయితే ఆయనపై వచ్చిన ఆరోపణలు, రేవంత్‌తో ఆయన సాన్నిహిత్యానికి మధ్య సంబంధం ఉందనే ప్రచారానికి కూడా ప్రస్తుతం అధికారిక ఆధారాలు లేవు.

### సీతక్క అసంతృప్తిగా ఉన్నారా?

మంత్రి సీతక్క కూడా ముఖ్యమంత్రి పనితీరుపై అసంతృప్తిగా ఉన్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. అయితే ఆమె స్వయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు నిర్ధారించే అధికారిక ప్రకటన ఇప్పటివరకు కనిపించలేదు.

### “20 సీట్లు కూడా రావు” అనే సర్వే?

ఇక కాంగ్రెస్ పార్టీ అంతర్గత సర్వేల్లో ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు జరిగితే పార్టీకి 20 సీట్లు కూడా రావని తేలిందనే ప్రచారం కూడా రాజకీయ వర్గాల్లో సాగుతోంది. అయితే ఈ సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలు, సంస్థ పేరు లేదా అధికారిక నివేదిక బయటకు రాలేదు. కాబట్టి దీనిని ధృవీకరించని రాజకీయ ప్రచారంగానే చూడాల్సి ఉంటుంది.

### హైకమాండ్‌కు కొత్త చిక్కులు

ఒకవైపు ప్రభుత్వ పాలనపై ప్రతిపక్షాల విమర్శలు.. మరోవైపు పార్టీలోనే సీనియర్ నేతల మధ్య విభేదాల ప్రచారం.. కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలంగాణలో కొత్త రాజకీయ సవాళ్లను తెచ్చిపెడుతున్నాయి. ముఖ్యమంత్రి మార్పు వంటి అంశాలపై కూడా ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ హైకమాండ్ నుంచి అలాంటి నిర్ణయంపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. మొత్తంగా చూస్తే.. తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత సమన్వయం, నాయకత్వం, పదవుల పంపకం, ప్రభుత్వ పాలన వంటి అంశాలపై నెలకొన్న అసంతృప్తి రాజకీయంగా కొత్త చర్చకు దారితీస్తోంది. రాబోయే రోజుల్లో ఈ విభేదాలు మరింత బహిరంగమవుతాయా? లేక అధిష్ఠానం జోక్యంతో పరిస్థితి చక్కబడుతుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

## పంజాగుట్ట శ్మశానవాటికలో కలకలం.. చిన్నారి మృతదేహం అదృశ్యం

హైదరాబాద్ : కవల పిల్లలను కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న దంపతులకు పంజాగుట్ట శ్మశానవాటికలో ఊహించని ఘటన ఎదురైంది. శ్మశానవాటికలో ఖననం చేసిన ఓ పసిపాప మృతదేహం కనిపించకపోవడంతో హైదరాబాద్‌లో కలకలం రేగింది. ఘటనపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చార్మినార్ ఝూన్సీ బజార్‌కు చెందిన దంపతులకు ఆరు నెలల క్రితం నెలలు నిండకుండానే కవల పిల్లలు జన్మించారు. తీవ్ర అనారోగ్యంతో బంజారాహిల్స్‌లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో శనివారం ఒక శిశువు మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు పంజాగుట్ట శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించి మృతదేహాన్ని ఖననం చేశారు. అయితే మరుసటి రోజే, ఆదివారం రెండో శిశువు కూడా మృతి చెందింది. దీంతో ఆ చిన్నారి మృతదేహాన్ని కూడా అదే శ్మశానవాటికలో ఖననం చేసేందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లారు. అక్కడికి వెళ్లిన వారికి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించే పరిస్థితి కనిపించింది. క్రితం రోజు ఖననం చేసిన మొదటి శిశువు మృతదేహం ఉన్న గొయ్యి తెరిచి ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. గొయ్యిలో పరిశీలించగా శిశువు మృతదేహం కనిపించలేదు. దీంతో వారు శ్మశానవాటిక సిబ్బందిని మృతదేహం గురించి ప్రశ్నించారు. అయితే సిబ్బంది నుంచి సరైన సమాధానం రాకపోవడంతో బాధిత కుటుంబం వెంటనే బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించింది.

**కాటికాపరిని అదుపులోకి తీసుకుని విచారణ :** ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా శ్మశానవాటికలో పనిచేసే కాటికాపరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మృతదేహం అదృశ్యమైన తీరుపై పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేస్తున్నారు. శిశువు మృతదేహాన్ని కుక్కలు ఏమైనా లాక్కెళ్లాయా? లేక మరేదైనా దురాగతం జరిగిందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# బెస్ట్ కపుల్ అవార్డు అందుకున్న అనిత రెడ్డి, రామ్ రెడ్డి దంపతులు






**డాక్టర్ కరుకాల అనితా రెడ్డి , కరుకాల రాంరెడ్డి దంపతులకు గ్లోబల్ బెస్ట్ కపుల్ అవార్డు -2026.**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్, గ్లోబల్ హ్యూమన్ రైట్స్, యాంటీ కరప్షన్ ,కన్జుమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంస్థ హైదరాబాద్ వారు అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, డాక్టర్ కరుకాల అనితా రెడ్డి, కరుకాల రాంరెడ్డి దంపతులకు వారు సమాజానికి, అనాథలకు, దివ్యాంగులకి, మహిళలకు, వృద్ధులకు, గత 30 సంవత్సరాలుగా స్వంత కర్చులతో నిస్వార్థంగా అందిస్తున్న సమాజ సేవలను గుర్తించి గ్లోబల్ బెస్ట్ కపుల్ అవార్డు -- 2026." అవార్డు ను అందించారు ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ ఒకే మాట,ఒకే బాట, ఒకే సేవ అంటూ జీవితం లోనే కాక సమాజ సేవలోను ఎందరికో స్పూర్తిగా నిలుస్తున్న ఆదర్శ దంపతులు డాక్టర్ అనితా రెడ్డి, కరుకాల రాంరెడ్డి గార్ల ను గ్లోబల్ బెస్ట్ కపుల్ -2026 ఎంపిక చేసి ఈ అవార్డు ను అందించడం మా సంస్థ కు గర్వకారణంగా ఉందని డాక్టర్ చక్రవర్తి తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డు మా సేవలకు గుర్తింపుగా లభించినందుకు చాలా ఆనందంగా ఉందని , భాద్యత మరింత పెరిగిందని మరిన్ని సమాజహితం కోరట్ట కార్యక్రమాలు నిర్వహిస్తామని, అవసరార్దులకు అండగా నిలుస్తామని తెలిపారు ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ చైర్మన్ చక్రవర్తికి కృతజ్ఞతలు తెలిపారు - డాక్టర్ అనితా రెడ్డి, అనురాగ్ సొసైటీ చైర్మన్ ,కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు

# ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలి





**వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత**

**హన్మకొండ, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు పౌరులుగా తమ బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) వరంగల్ ఫీల్డ్ కార్యాలయం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా'పై నిర్వహిస్తున్న రెండు రోజుల ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ ఔట్రీచ్ ప్రోగ్రాం (ఐసీఓపీ), ఫొటో ఎగ్జిబిషన్‌ను మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ప్రారంభించారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం సీబీసీ వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ తరుణ్ కుమార్ బోడా జాతీయ పతాకం ప్రస్థానం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన అంశాలను ఫొటో ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడటంతో పాటు దేశ అభివృద్ధిలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, బాధ్యతలు, పౌరులుగా తమ కర్తవ్యాలు ఏమిటో ఇలాంటి కార్యక్రమాలు గుర్తు చేస్తాయని అన్నారు. ఎప్పుడూ హక్కుల కోసం పోరాడటం ఒక నాణేనికి ఒక వైపు మాత్రమే. మరోవైపు మన బాధ్యత ఏమిటో కూడా తప్పనిసరిగా తెలుసుకోవాలి అని పేర్కొన్నారు. మనకు లభించిన స్వాతంత్ర్యానికి గౌరవం, విలువ ఇస్తూ భవిష్యత్ తరాలకు ఎలాంటి సమాజాన్ని అందించాలనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. దేశాభివృద్ధి, భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని తెలిపారు. యువత తమ జీవితాలను ఎలా మలుచుకోవాలనేది వారి చేతుల్లోనే ఉందని, కష్టపడి పనిచేసి జీవితాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు.

**స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత**

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా'పై ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యం కోసం జరిగిన త్యాగాలు, పోరాటాల జ్ఞాపకాలను ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించడం మన అదృష్టమని, ఇంత గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను వారసత్వంగా పొందడం మనకు లభించిన గొప్ప అవకాశమని అన్నారు. భారత రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులను కల్పించిందని తెలిపారు. ఆగస్టు 15, జనవరి 26 వంటి జాతీయ పర్వదినాలను ఘనంగా నిర్వహించడంతో పాటు స్వాతంత్ర్యం వెనుక ఉన్న కృషి, త్యాగం, పోరాటాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈరోజు మనం చూస్తున్న జాతీయ పతాకం ఒక్క రోజులో రూపుదిద్దుకున్నది కాదని, దాని వెనుక ఎన్నో సంవత్సరాల కృషి, పోరాటం ఉందని కలెక్టర్ వివరించారు. మనకు లభించిన స్వేచ్ఛ, ప్రజాస్వామ్య వ్యవస్థను కృతజ్ఞతతో గుర్తుంచుకోవాలని, వాటిని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు మరింత బలమైన ప్రజాస్వామ్యాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా'పై నిర్వహించిన వివిధ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థుల్లో దేశం పట్ల బాధ్యతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో కళా బృందాలు ప్రదర్శించిన 'హర్ ఘర్ తిరంగా' యక్షగానం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజనీ లత, ప్రోగ్రామ్ ఇన్‌చార్జి సమత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**నాలుగో బెటాలియన్, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమాలు**



**వరంగల్, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

సైబర్ నేరాల నివారణతో పాటు వాటిపై దర్యాప్తు, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ (జజూూ) ఆధ్వర్యంలో మంగళవారం రెండు సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించారు. మామునూరులోని నాలుగో బెటాలియన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపీ ఎ. వెంకటరమణ, ఎస్ఐ చరణ్ కుమార్, హెచ్‌సీ శ్రీనివాస్, పీసీలు ధనేష్, రాజు పాల్గొని సుమారు 200 మంది కానిస్టేబుళ్లకు సైబర్ నేరాల దర్యాప్తు, ఆర్థిక సైబర్ నేరాలు, డిజిటల్ సాక్ష్యాల సేకరణ, కేసుల నమోదు, సైబర్ పోర్టల్ వినియోగం, సైబర్ మోసాల విషయంలో 'గోల్డెన్ అవర్'లో తక్షణ స్పందన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనధికారిక ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటికి దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. సైబర్ నేరాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జె. రాజేందర్, కమాండెంట్ డి. శివప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, మ్యూల్ అకౌంట్లు, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు ఇవ్వడం వల్ల ఎదురయ్యే ఆర్థిక, చట్టపరమైన ప్రమాదాలను విద్యార్థులకు వివరించారు. కమీషన్ కోసం తమ బ్యాంకు ఖాతాలను ఇతరులు ఉపయోగించుకునేందుకు అనుమతించడం కూడా తీవ్రమైన చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు, యాప్‌లు, పెట్టుబడి ఆఫర్లు, ఆన్‌లైన్ ఉద్యోగ ప్రకటనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను వెల్లడించవద్దని, అనుమానాస్పద కాల్స్, సందేశాలకు స్పందించే ముందు వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని పోలీసులు సూచించారు. తెలియని లింకులను క్లిక్ చేయకూడదని, అనధికారిక యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడంతో పాటు, ఒఒఒ.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅలో ఫిర్యాదు నమోదు చేయాలని పోలీసులు సూచించారు.

# పశుసంవర్ధక శాఖ కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

**పశుపోషకులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**






పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి, పశుపోషకులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ డాక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ ఐడీఓసీ సమావేశ మందిరంలో పశుసంవర్ధక, పశువైద్య శాఖ కార్యకలాపాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా కార్యక్రమాల అమలు, పురోగతిని సమీక్షించారు. పశువులకు సకాలంలో వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, పశుగణన, పశుపోషకులకు అవగాహన కార్యక్రమాలు, పశుసంపద అభివృద్ధి, పాడి పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పశువులకు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, టీకా కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో పశుపోషకులకు అందుబాటులో ఉండేలా పశువైద్య సేవలను మరింత విస్తరించాలని, అత్యవసర పరిస్థితుల్లో సత్వర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశుపోషకుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం అందేలా చూడాలని తెలిపారు. పశుసంపదను పెంపొందించడం ద్వారా రైతులు, పశుపోషకులకు అదనపు ఆదాయ మార్గాలు కల్పించడంతో పాటు పాడి పరిశ్రమ, అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు, పశువైద్య సిబ్బంది నిరంతరం పర్యటిస్తూ పశుపోషకుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని, పశుసంపద సంరక్షణతో పాటు పశుపోషకుల ఆదాయం పెరిగేలా శాఖా కార్యక్రమాలు ఫలితాలను ఇచ్చే విధంగా కార్యాచరణ రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకృష్ణ, పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# శ్రీకాంత్ నాయక్‌కు 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చిన డా. బరిగెల శివ

**ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి చేరుకుని పరామర్శ.. మెరుగైన వైద్యం అందించాలని సూచన**

**హన్మకొండ, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో గాయపడిన బానోత్ శ్రీకాంత్ నాయక్‌ను జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డా. బరిగెల శివ పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న వెంటనే రోహిణి హాస్పిటల్, హన్మకొండకు చేరుకున్న ఆయన, రోహిణి హాస్పిటల్ చైర్మన్ డా. బుచ్చి రెడ్డితో కలిసి శ్రీకాంత్ నాయక్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ నాయక్‌తో కొద్దిసేపు మాట్లాడిన డా. బరిగెల శివ, ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు అందుతున్న వైద్య చికిత్స, ఆరోగ్య పరిస్థితి, వైద్యుల పర్యవేక్షణ తదితర అంశాలపై డా. బుచ్చి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ నాయక్‌కు మెరుగైన వైద్యం అందిస్తూ, త్వరగా కోలుకునేలా అవసరమైన వైద్య చర్యలు చేపట్టాలని సూచించారు. అనుకోకుండా జరిగిన ప్రమాదంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో డా. బరిగెల శివ వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్యపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనలు పాటిస్తూ చికిత్స కొనసాగించాలని సూచించారు. ఈ కష్ట సమయంలో శ్రీకాంత్ నాయక్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. శ్రీకాంత్ నాయక్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలి.





అవసరమైన వైద్య సహాయం అందించడంతో పాటు, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటాం" అని డా. బరిగెల శివ తెలిపారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన డా. బరిగెల శివ, శ్రీకాంత్ నాయక్ ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీకాంత్ నాయక్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సాధారణ జీవితానికి తిరిగి రావాలని డా. బరిగెల శివ ఆకాంక్షించారు. ఈ పరామర్శ సందర్భంగా రోహిణి హాస్పిటల్ హన్మకొండ చైర్మన్ డా. బుచ్చి రెడ్డి, జై భీమ్ సంస్థల ప్రతినిధులు, శ్రీకాంత్ నాయక్ కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి



**హన్మకొండ, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

నెలవారీ తనిఖీల్లో భాగంగా హనుమకొండలోని రెడ్‌క్రాస్ భవనం వెనుక ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి మంగళవారం పరిశీలించారు. గోడౌన్‌లోని స్ట్రాంగ్‌రూమ్ సీళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేసిన కలెక్టర్, భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోడౌన్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. షిఫ్టుల వారీగా కేటాయించిన విధులను సమయపాలనతో నిర్వహిస్తూ, భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. గోడౌన్‌కు సంబంధించిన రికార్డులు, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అన్ని నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు జగత్ సింగ్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ

**సికింద్రాబాద్, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**




ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ మంగళవారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని మారు బోనం సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి, అర్చకులు డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రధానార్చకుల ఆధ్వర్యంలో జరిగిన మారు బోనం సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి మారు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బోనమెత్తిన మహిళలకు చీర, సారె అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి మారు బోనం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారికి సమర్పించిన బియ్యంతో మారు బోనం చేయడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన ఆచారమని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. ప్రభుత్వ ఏర్పాట్లకు ప్రజల సహకారం తోడవడంతో ఈ ఏడాది బోనాల ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు.




## పే టీఎం సంస్థలో 30 ఉద్యోగ అవకాశాలు

**12న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా**



తెలంగాణ ప్రభుత్వము
జిల్లా ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ

జిల్లా ఉపాధి కార్యాలయం,
వరంగల్.

జాబ్ మేళా పత్రిక ప్రకటన

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు తెలియజేయునది ఏమనగా, paytm, హనుమకొండ వరంగల్ జిల్లాలలో క్రింద తెలియపరిచిన sales officer, Senior Sales Officer పోస్టులలో ఉద్యోగాలు కల్పించేందుకు తేది.12.08.2026 రోజున ములుగు రోడ్, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ వద్ద ఉన్న జిల్లా ఉపాధి కార్యాలయం (MCC Warangal) నందు జాబ్ మేళా నిర్వహిస్తునందున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువకులకు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ఉపాధి అధికారి బి. సాత్విక గారు తెలిపారు.

| S.no | Name of company | Job role | Qualification | Vacancy | Gender | Age | Salary | Job location |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Paytm | Sales Officer, Senior Sales Officer | 10th/ 12th /any degree | 30 | Male | Upto 32 years | 18,500 to 35,000 + incentives | Warangal Hanmkonda Narsampet Janagam |

కావున, అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు అవసరమైన ధృవపత్రాలతో ఉదయం 11:00 గంటలకు ఇంటర్వ్యూకు హాజరుకావలెను. మరిన్ని వివరాల కోసం WhatsApp ఛానల్ "dee_warangal" మరియు Instagram ఛానల్ "dee_warangal_" ను ఫాలో అవ్వండి.

District Employment Officer
District Employment Exchange
WARANGAL

దీని ప్రతి శ్రీయుత ఉప సంచాలకులు, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయం హనుమకొండ గారికి సమర్పిస్తు అన్ని దినపత్రికలలో ప్రకటించుటకు కోరనైనది.

**వరంగల్, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 12న జాబ్‌మేళా నిర్వహించనున్నారు. వరంగల్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయం (ఎంసీసీ)లో ఉదయం 11 గంటలకు ఈ జాబ్‌మేళా ప్రారంభం కానుంది. పే టీఎం సంస్థలో సేల్స్ ఆఫీసర్, సీనియర్ సేల్స్ ఆఫీసర్ పోస్టులకు మొత్తం 30 ఖాళీలు ఉన్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. సాత్విక్ తెలిపారు. 10వ తరగతి, 12వ తరగతి లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి, 32 సంవత్సరాల లోపు పురుష అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18,500 నుంచి రూ.35,000 వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్‌లు అందనున్నట్లు తెలిపారు. వరంగల్, హనుమకొండ, నర్సంపేట, జనగామ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలతో 12న ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో జరిగే జాబ్‌మేళాకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాల కోసం వాట్సాప్ ఛానల్ 'సవవబిఝుతీఝఅస్త్రుఝశ్రీ', ఇన్‌స్టాగ్రామ్ 'సవవబిఝుతీఝఅస్త్రుఝశ్రీబి' ను అనుసరించాలని కోరారు.

## అభివృద్ధికి ఆదర్శం ప్రభుత్వ పాలన శాస్త్రం

**మానవీయ భవనానికి మరువలేని అభివృద్ధిని అందిస్తుంది.**
**పచ్చదనం, పరిశుభ్రతకు మారుపేరుగా నిలుస్తుంది.**
**విశ్వవిద్యాలయం పట్ల అంకితభావాన్ని కనపరుస్తుంది.**
**విభాగ అధిపతి సేవలు విశ్వవిద్యాలయానికి మేలు చేస్తున్నాయి.**
**ఆచార్య శ్రీనివాసరావు పెద్దమళ్ళను అభినందించిన కేయూ ఈసీ మెంబర్ డాక్టర్ అనిత రెడ్డి.**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**



విశ్వవిద్యాలయ అభివృద్ధి పట్ల అంకితభావంతో పనిచేసే ఆచార్యులను అభినందించుకోవాలని డాక్టర్ అనిత రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం విద్యాభివృద్ధికి దోహదపడాలంటే దృఢమైన సంకల్పంతో కూడిన విద్యాభివృద్ధి జరిగి తీరాలన్నారు.పాఠ్యాంశాల బోధన,పరిశోధన అభివృద్ధి క్షేత్రస్థాయిలో మెరుగుపడినప్పుడే విశ్వవిద్యాలయానికి తగిన అభివృద్ధి అనే గుర్తింపు దక్కుతుందని తమ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు కె .అనితా రెడ్డి సందర్శించినారు. విభాగాల అధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస రావు పెదమళ్ళను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు.విభాగాల పనితీరు పట్ల, అభివృద్ధి కార్యక్రమాల పట్ల,విభాగాల ఆధ్వర్యంలోజరుగుతున్న పరిశుభ్రత, ప్రకృతి అభివృద్ధి, గ్రీనరీ తోడ్పాటుకు సహకరించబడుతున్న విధానాలను తెలుసుకొని పూర్తిస్థాయిలో అభినందించటం జరిగింది.. అట్లానే యూనివర్సిటీ పని తీరు, పాలక మండలి పాత్ర మీద చర్చించినారు. విశ్వవిద్యాలయంలో దీర్ఘకాలికంగా పేరుకుపోతున్న సమస్యలకు పరిష్కార మార్గాలను కనుక్కోవడంలో మేధావుల తోడ్పాటు ఎంతో అవసరమని తన అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది.విద్యార్థుల అభివృద్ధి పరిశోధనకు ప్రాధాన్యత ఇవ్వగలిగినప్పుడే విశ్వవిద్యాలయానికి తగిన గుర్తింపు లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ చీకటి.శ్రీను, డాక్టర్ బుర్రి . ఉమ శంకర్, డాక్టర్ మోహన్, డాక్టర్ దేవేందర్ చారి పాల్గొన్నారు.

# గరిటెడైనా చాలు.. ఈ పాలు!

**గాడిద పాలకు పెరుగుతున్న డిమాండ్..**
**10, 20 ఎంఎల్ మోతాదుల్లోనే విక్రయాలు**

**హన్మకొండ, 11 ఆగస్టు 2026(జై భీమ్ న్యూస్)**

పాలు ఆరోగ్యానికి మంచివని అందరికీ తెలిసిందే. అయితే గాడిద పాలు తాగితే పలు అనారోగ్య సమస్యలు తగ్గుతాయనే ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. దీంతో ప్రస్తుతం గాడిద పాలకు కొందరిలో డిమాండ్ పెరుగుతోంది. గాడిద పాలను విక్రయించే వారు గ్రామాలు, పట్టణాల్లో ఇంటి వద్దకే తీసుకొచ్చి విక్రయిస్తుండటంతో ప్రజలు ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. సాధారణంగా పాలను లీటర్, అర లీటర్ చొప్పున కొనుగోలు చేస్తుంటారు. కానీ గాడిద పాలను మాత్రం 10 ఎంఎల్, 20 ఎంఎల్ మోతాదుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. ధర అధికంగా ఉండటంతో తక్కువ పరిమాణంలో తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయనే నమ్మకంతో గాడిద పాలను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

**పోషకాలు పుష్కలం**

గాడిద పాలలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం వంటి ఖనిజాలు ఉంటాయని చెబుతున్నారు. అయితే వీటి పరిమాణం ఆవు పాలతో పోలిస్తే తక్కువగా ఉండవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. గాడిద పాలలోని కొన్ని ప్రొటీన్లు, బయోయాక్టివ్ పదార్థాలు ఆరోగ్యంపై చూపే ప్రభావాలపై పరిశోధనలు కూడా కొనసాగుతున్నాయి.

**రోగనిరోధక శక్తికి మేలు?**

గాడిద పాలు రోగనిరోధక వ్యవస్థకు కొంత మేలు చేయవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇందులోని కొన్ని పదార్థాలు రోగనిరోధక కణాల పనితీరును ప్రభావితం చేయవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. అలాగే గాడిద పాలలో ఉండే వే ప్రోటీన్ గ్లూకోజ్ జీవక్రియ, ఇన్సులిన్ స్పందనపై ప్రభావం చూపే అవకాశం ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే గాడిద పాలు తాగడం వల్ల మధుమేహం సహా దీర్ఘకాలిక వ్యాధులు పూర్తిగా నయం అవుతాయనే ప్రచారాన్ని శాస్త్రీయంగా నిర్ధారించలేదని నిపుణులు స్పష్టం



చేస్తున్నారు. వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకోవడం కొనసాగించాల్సిందేనని సూచిస్తున్నారు. గాడిద పాలను ఆహారంలో పోషక పదార్థంగా ఉపయోగించుకోవచ్చని, అయితే పాల అలెర్జీలు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సామాజిక శాస్త్రవేత్త డా. ఎం. సుభాష్ చంద్ర తెలిపారు. పాలను తీసుకునే ముందు పరిశుభ్రత, నాణ్యత, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem TV

# పళ్ల బురుసు ఓ సందేశాత్మక చిత్రం

## శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

**దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ**




రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది

## టాక్సిక్ రన్‌టైమ్ పై ఆసక్తికర ప్రచారం

ప్రస్తుతం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'టాక్సిక్ ఒకటి. యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'టాక్సిక్' రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. గీతూమోహన్ దాస్ తన కథపై నమ్మకంతోనే ఈ నిడివితో సెన్సార్‌కు పంపారని సమాచారం. ఈ సినిమాను ప్రైమ్ బిగ్ స్క్రీన్ ఫార్మాట్ అయిన ఐమాక్స్‌లో కూడా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. కన్నడ ఇండస్ట్రీ నుంచి ఐమాక్స్ ఫార్మాట్‌లో విడుదలవుతోన్న రెండో సినిమా ఇది కాగా.. రెండు ఐమాక్స్ చిత్రాలను (కేజీఎఫ్ 2, టాక్సిక్) తన ఖాతాలో వేసుకున్న ఏకైక కన్నడ స్టార్‌గా యశ్ రికార్డు సృష్టించారు. త్వరలోనే దేశవ్యాప్తంగా ఐమాక్స్ బుకింగ్స్ కూడా ప్రారంభం కానున్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

## కలెక్షన్లలో కనకరాజు దూకుడు

మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.







'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్టిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో

జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ లాల్ కుమార్తె విస్మయ

**తుడక్కం మూవీతో అరంగేట్రం**

మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.6.8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్‌లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ.2.55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ.6.63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

